



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్**

సోమవారం 21 ఏప్రిల్ 2025 పేజీలు 10


# ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

- సమాజంలోని ప్రతి క్రైస్తవుడు దేశంలో శాంతి భద్రతల కొరకు ప్రార్థిస్తారు
- క్రైస్తవులు శాంతిని కోరుకుంటారు : పాస్టర్ విజయ రావు







మొయినాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 18 ) ప్రపంచానికి శాంతిని నెలకొల్పేందుకు గత శుక్రవారం గుడ్ ఫ్రైడే దినాన మరణించి సమాధి చేయబడి మూడవరోజు తిరిగి లేచిన దినాన్ని ఈస్టర్ పండుగగా ప్రపంచంలోని క్రైస్తవ సమాజం జరుపుకుంటుందని మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ డిస్టిక్ సూపర్డెంట్ విజయరావు అన్నారు ఆదివారం ఏసుక్రీస్తు పునరుద్ధానం తిరిగి లేచిన దినాన్ని ఈస్టర్ పండుగను మండలంలోని మిగతా 2లో

కాంగ్రెస్ హయంలోనే

# అన్ని వర్గాలకు న్యాయం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్, 20బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20) ః కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్లారెడ్డిగూడ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మల్గారి మోహన్‌రెడ్డి తన అనుచరులు 20మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీని వీడి ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ మల్గారి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని, పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకత్వంలో మిగతా 2లో

# శంకరపల్లిలో రోజూ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలు



- ఆర్టీసీ దుకాణ సముదాయాల ముందు ఇష్టానుసారం రోడ్లపైనే ఫుట్ పాత్ వ్యాపారాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆర్టీసీ అధికారులు, మున్సిపల్ అధికారులు

శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20) శంకరపల్లి పట్టణ కేంద్రంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతుండడంతో, ప్రజలు ట్రాఫిక్ వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శంకరపల్లి ప్రధాన చౌరస్తాలో ఆర్టీసీ దుకాణ సముదాయాల ముందు పర్మిషన్లు లేకుండా ఫుట్ పాత్ వ్యాపారాలు జరుపుతున్నారు. దీంతో రోడ్డుకు ప్రక్కన స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ దుకాణ సముదాయాల యజమానులు వారి దుకాణాల ముందు ఆర్టీసీ మరియు మున్సిపల్ అధికారులు అనుమతులు లేకుండా ఫ్రూట్ జ్యూస్ డబ్బాలు, పాన్ షాపులు, టీ స్టాళ్లు మొదలగు వ్యాపారాలకు రోజుకు 500 నుండి 1000 రూపాయలు వసూలు చేస్తూ ఫుట్పాత్ వ్యాపారాలకు కిరాయిలకు ఇస్తున్నారు. దీంతో రోడ్డు ప్రక్కన స్థలం లేకపోవడంతో ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని అప్పటి ఫుట్పాత్ వ్యాపారాలు తొలగించిన, కొన్ని రోజులు గడవగానే మళ్లీ అనుమతులు లేకుండా ఫుట్పాత్ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా అనుమతులు లేని దుకాణ సముదాయాల ముందు గల ఫుట్పాత్ వ్యాపారాలు తొలగించి, ట్రాఫిక్ సమస్య కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అనుమతులు లేకుండా ఆర్టీసీ సముదాల ముందు గల డబ్బాలను తొలగిస్తాం : మున్సిపల్ కమిషనర్ యోగేష్

శంకర్పల్లి ప్రధాన చౌరస్తాలో గల ఆర్టీసీ దుకాణ సముదాయాల ముందు అనుమతులు లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. ఆర్టీసీ దుకాణ యజమానులు ఆర్టీసీ వారు కేటాయించిన వారి షాపుల వరకే వ్యాపారాలు కొనసాగించాలని, వారి షాపుల ముందు డబ్బులు తీసుకొని ఫుట్పాత్ వ్యాపారులకు మిగతా 2లో

# బిజెపి నేతలు మాట్లాడే ముందు అన్ని తెలుసుకొని మాట్లాడండి



- దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారా
- కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది దొడ్డు బియ్యం ఇస్తున్నారు
- తెలంగాణా ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:21): బిజెపినాయకులు మాట్లాడే ముందు అన్ని తెలుసుకొని మాట్లాడండి అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చలి వెంద్రమ్ పల్లి రాజు అన్నారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారా!అని ఆయన ప్రశ్నించారు. మిరు మాట్లాడే ముందు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామా, దొడ్డు బియ్యం పంపిణీ చేస్తున్నామా, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్న బియ్యం పంపిణీ చేస్తలేరు అని ఘాటుగా విమర్శించారు. మా ప్రభుత్వం నీరు పేద లు కూడా సన్న బియ్యం తినాలనే దృక్పథంతో ప్రవేశ పెట్టిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల నద్దివిరుసుతున్నరని గాస్, పెట్రోల్ ధరలు అమాంతంగా పెంచారని ఆయన తెలిపారు. పెంచిన ధరలను కప్పి పుచ్చుకోవడానికి మాట్లాడి నరని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ము లో పేదలకు 89.95 లక్ష ల రేషన్ కార్డు లు ఉన్నాయని ఆయన తెలిపారు. మొత్తం లబ్ధిదారులు 2.81 కోట్ల మంది కి సన్న బియ్యం పంపిణీ మా ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా బిజెపి పాలితరాష్ట్రాల్లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయండని ఆయన అన్నారు. ప్రస్తుతం మీరిచ్చే దొడ్డు బియ్యం గురించి మాట్లాడే ముందు సన్న బియ్యం తినే పేద వాళ్లను అడిగి తెలుసుకోండి అని ఆయన అన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20): మధుర స్మృతులు అలనాటి..జ్ఞాపకాలు విద్యార్థి దశలో చేసిన అల్లరి... గురువులను ఆటపట్టించిన తీరు...ఆపూర్వ విద్యార్థులు నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా రోజంతా గడిపారు. కందుకూరు మండలం లేమూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 సంవత్సరానికి చెందిన 10 వ తరగతి విద్యార్థులు 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ బన్‌కెట్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు పలకిరించుకుంటూ.. గతంలో వారు చేసిన చిలిపి చేష్టలను అల్లరిపనులను గుర్తుకు తెచ్చుకుంటు మధురానుభూతిని పొందారు. కొంత మంది విద్యార్థులు వారి ఎదుగుదలకు కారణమైనా గురువులను గుర్తు చేసుకున్నారు. "పంచుతూ పోతే తరిగేది ధనం పెరిగేది విద్యఅని అలాంటి విద్యను ఎంత మందికి పంచితే అంత గొప్ప" అని కొందరు గురువులు మాట్లాడారు. కుటుంబాల గురించి కష్టసుఖాల గురించి సంతోషాలు చర్చించుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి సమ్మేళనంలో తమ భావాలను వ్యక్త పరి చారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ కాలనీ ఫ్లాట్, హౌస్ ఓనర్స్ సంక్షేమ సంఘం ఎన్నిక

– అధ్యక్షునిగా పీఎస్ గోపాలచారి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20): భాగ్యనగర్ కాలనీ ఫ్లాట్, హౌస్ ఓనర్స్ సంక్షేమ సంఘం కాలనీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని సంఘం నూతన అధ్యక్షులు పీఎస్ గోపాలచారి అన్నారు. బీజేఎంసీ హైదర్‌షాకోట్ గ్రామంలోని భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా పీఎస్ గోపాలచారి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథం సురేందర్, సహాయ కార్యదర్శి పి.లక్ష్మారెడ్డి, కోశాధికారి ఎం.జనగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్‌గౌడ్, కల్చరల్ సెక్రటరీ సాయికిరణ్, ఎలక్షన్ లో వైస్ ప్రెసిడెంట్ అంజన్ భాష గెలుపొందారు. కాలనీ సంక్షేమం గురించి ఎల్లవేళలా పాడుతామని గెలుపొందిన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ నాయకుడు టింకురెడ్డి గెలుపొందిన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కాలనీ అడ్వైజర్ కటారె రామ్ నరేష్ గెలుపొందిన కమిటీ సభ్యులను అభినందించారు. శ్రీ విజయ గణపతి దేవాలయం కమిటీ సభ్యులు వర ప్రసాద్, నారాయణరావు, రవికుమార్, లక్ష్మీనారాయణలు కాలనీలో గెలుపొందిన నాయకులను ఘనంగా సన్మానించి అభినందించారు.

# కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాలకు న్యాయం



**మొదటిపేజీ తరువాయి...** మల్లారెడ్డిగూడ గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని, ఆయన నాయకత్వంలో పని చేసేందుకు తాము కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు చెప్పారు. నాపై నమ్మకంతో నావెంట వచ్చి నాతో పాటు కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు ఏ కష్టం వచ్చిన తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి కాపాడుకుంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, పల్గుట్ట మాజీ సర్పంచ్ నర్సింలు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయకులు మల్గారి మాధవ్‌రెడ్డి, ఎం.ప్రతాప్‌రెడ్డి, ఎం.రాంరెడ్డి, ఎం.వెంకట్‌రెడ్డి, ఎం.మల్లారెడ్డి, ఎం.అంజిరెడ్డి, ఎర్ర రాములు, ఎర్ర వెంకటస్వామి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.రాంచెంద్రారెడ్డి, ఎస్.అంజిరెడ్డి, ఎర్ర రాజు, ఎర్ర గోపాల్, చిన్న మాధవ్‌రెడ్డి, ఎం.రఘురాంరెడ్డి, ఎర్ర శ్రీకాంత్, ఎం.సంజీవరెడ్డి, ఎం.మధుసూదన్‌రెడ్డి, బిక్షపతి, జి.రాంరెడ్డి, చిన్న వెంకట్‌రెడ్డి, ఎం నడిపోల్ల మల్లారెడ్డి, ఎం.సుధాకర్‌రెడ్డి, ఎస్.రాజేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, ఎం.రఘుపతిరెడ్డి చేరారు.

# శంకరపల్లిలో రోజూ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యలు



**మొదటిపేజీ తరువాయి...** కిరాయిలకు ఇవ్వడం సరికాదని అన్నారు. అనుమతులు లేకుండా ఫుట్పాత్ వ్యాపారులకు కిరాయిలకు ఇస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్టీసీ దుకాణాల ముందు ఫుట్పాత్ వ్యాపారాలకు తాము ఏలాంటి అనుమతులు ఇవ్వలేదు :ఆర్టీసీ డిపో–2 మేనేజర్ కృష్ణమూర్తి శంకర్పల్లి ప్రధాన చౌరస్తాలో గల ఆర్టీసీ దుకాణాల ముందు ఫుట్పాత్ వ్యాపారస్తులకు దుకాణ యజమానులు కిరాయిలకు ఇవ్వడానికి తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఆర్టీసీ డిపో–2 మేనేజర్ కృష్ణమూర్తి అన్నారు. గతంలో తాము దుకాణ యజమానులకు ఫుట్పాత్ వ్యాపారస్తులకు కిరాయిలకు ఇవ్వకూడదని చెప్పిన వారు పట్టించుకోలేదని అన్నారు. మున్సిపల్ అధికారులకు కూడా తాము గతంలో వీటి గురించి సమాచారం ఇచ్చామని, తిరిగి మళ్లీ ఒకసారి మున్సిపల్ అధికారులకు దరఖాస్తు పంపిస్తామని అన్నారు.

# ఘనంగా తొర్రూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 20) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.1999 –2000 సంవత్సరం బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులందరూ ఒక చోటుకు చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.25 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.విద్య నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థులంతా కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శైలజ, రత్నమాల, నరసింహమూర్తి, సుజాత, తులసి భాయి, కృష్ణమూర్తి, కొత్త శ్రీరాములు గౌడ్, సంగీ వెంకటేష్, పూర్వ విద్యార్థులు వి.సురేష్, ఎస్. వెంకట్ రెడ్డి, ఎం.ఎల్లయ్య, కె.కొమరయ్య, బాబూలాల్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, ప్రేమలత, అరుణ, ఆండాలు, లావణ్య, రాజమణి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



**మొదటిపేజీ తరువాయి...** అన్ని గ్రామాల్లోని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మొయినాబాద్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో ఏసుక్రీస్తు పునరుద్ధానుడై తిరిగి లేచిన సన్నివేశాలను ఆటక రూపం లో ప్రదర్శించి ప్రజలను ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా మొయినాబాద్ మెథడిస్ట్ చర్చ్ డిస్టిక్ సూపర్డెంట్ విజయ రావు మాట్లాడుతూ ప్రపంచంలో పాపం ఎక్కువై మనిషిని మనిషిగా చూడక సృష్టికర్తను మరచి సృష్టిని పూజిస్తున్న ఆ రోజుల్లో మనిషికి దేవునికి మధ్య ఉన్న అగాధాన్ని దూరం చేసేందుకే 2025 సంవత్సరాల క్రితం దేవుడు ఏసుక్రీస్తు మానవరూపం దాల్చి 33 1/2 సంవత్సరాలు జీవించి పాప పరిహారార్థం తను బలియాగం అయ్యాడని ఆ రోజుల్లో రోమన్ చక్రవర్తుల చేతిలో సిలువ వేయబడ్డాడు శుక్రవారం సమాధి చేయబడి మూడవరోజు ఆదివారం తెల్లవారుజామున మూడు గంటలకు మరణాన్ని జయించి తిరిగి లేచి ఈ లోకానికి రక్షణ కలగ చేశాడని ఆయన తెలిపారు ఈ సందర్భంలో ప్రపంచంలోని పరిస్థితి క్రైస్తవుడు ఈస్టర్ పండుగను గొప్పగా జరుపుకుంటారని సమాజంలో శాంతిని సమాధానాన్ని ప్రతి క్రైస్తవుడు కోరుకుంటాడని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభువుని ఆరాధించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మంచాల, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 20) : మంచాల మండల పరిధిలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం 2009–2010 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గత చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు.అనంతరం ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ జ్యోతి, సంధ్యారాణి , దమయంత్రి , శ్రీలక్ష్మి, రాధ, సునీత , విద్యార్థులు పద్మ, ప్రియాంక, విజయ, రాణి, శిల్ప, రాధిక పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

◆ ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
◆ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):** రైతులు ధాన్యం విక్రయాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని, మద్దతు ధర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో వరి ధాన్యం కొనుగులు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. అదే విధంగా కొడంగల్ మండలంలోని పెద్ద నందిగామ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు అందిస్తున్న బోనస్ తో రైతులకు మేలు జరుగుతుందన్నారు. మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కటకం శివ కుమార్ గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్ఎం.ప్రశాంత్, టిపీసీసీ ప్రతినిధి మొహమ్మద్ యూసుఫ్, పీఏసీఎస్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్, పెద్దనందిగామ మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, దాము, భీములు, ఏఎంసీ కమిటీ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, మిఠాయి రాజు, సయ్యద్ మునీర్, ఎల్.చంద్రప్ప, మొహమ్మద్ ఆరిఫ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు


జన్మదిన వేడుకల్లో టీడీపీ నాయకులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు తలారి శేఖర్ , డీ.కే.రాములు, సామల వెంకటప్రసాద్ లు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం, అభివృద్ధిపై అపార అవగాహన, ఆంధ్రరాష్టానికి పెట్టుబడులు తెచ్చే సమర్థత ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో హైటెక్ సిటీ, సైబరాబాద్ నగరం చంద్రబాబు ఘనతే అని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుమ్మరి అంజిలయ్య , ఆవుల అమృత రెడ్డి, బస్వరాజ్, మల్లేష్, సంపల్లి వెంకటయ్య, మద్దూరు రవి, నిడ్జింత సాయప్ప తదితరులు పాల్గొన్నారు.



## భాస్కర్ రెడ్డి కి గ్రేడ్-2 అధికారిగా పదోన్నతి

ప్రభుత్వ ఉత్తర్వులతో మరింత బాధ్యత: కమిషనర్ భాస్కర్ రెడ్డి
మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఘనసన్మానం



**కీసర,మేజర్ న్యూస్,( ఏప్రిల్ 20):** నాగారం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. భాస్కర్ రెడ్డి, గ్రేడ్-3 నుండి గ్రేడ్-2 అధికారిగా పదోన్నతి పొందారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది ఆయన్ని శాలువతో ఘనంగా ఆదివారం సన్మానించారు. పదోన్నతి పొందిన కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ పదోన్నతిని నా వ్యక్తిగత విజయం కాకుండా మా బృందం సమిష్టి కృషికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నాను. ప్రజలకు మరింత నిబద్ధతతో సేవలందించడానికి ఇదే ప్రేరణ” అని తెలిపారు.

## క్రికెట్ ఆడుతుండగానే కుప్పకూలిన యువకుడు..

◆ ఆసుపత్రికి తరలించే లోగా మృతి
◆ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన

**కీసర,మేజర్ న్యూస్,ఏప్రిల్ 20:**



క్రికెట్ ఆడుతుండగానే ఓ యువకుడు అకస్మాత్తుగా కుప్పకూలి మృతిచెందిన విషాదకర ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. నగరం లోని బోయిన్‌పల్లిలో నివాసముండే మూలే ప్రణీత్ (32), తన స్నేహితులతో కలిసి రాంపల్లి దాయరలోని త్యాగి స్పోర్ట్స్ వెన్యూ క్రికెట్ గ్రౌండ్‌లో ఆట ఆడుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కస్పరాజు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం %-% ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో ప్రణీత్ క్రికెట్ ఆడుతుండగా అకస్మాత్తుగా శ్వాస ఆడకపోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. తోటి ఆటగాళ్లు వెంటనే స్పందించి అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి, సమీపంలోని విజయ ట్రామా ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు పరీక్షించిన సమయంలో అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్టు ధ్రువీకరించారు. అసహజ మరణంగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస్ తెలిపారు. మృతుడికి ఎలాంటి పూర్వ వైద్య సమస్యలు లేకపోవడం కుటుంబాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతుడి తండ్రి జగదీష్ మృతి చెందడం తో ఆ బ్యాంక్ లోనే తాను విధులు నిర్వహిస్తూ, ఉన్నాడు “శనివారం రాత్రి కూడా సాధారణంగానే ఉన్నాడు%ౌ% ఇలా అర్థతరంగా జీవితం ముగిసిపోతుందని ఊహించలేదు” అని మృతుడి కుటుంబ సభ్యులు అతని స్నేహితులు వేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## మొరంగపల్లి శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం వివాదాస్పద భూమిని సందర్శించిన బీజేపీ నాయకులు....



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):**

సూర్య ఎఫెక్ట్....



అనంతుని భూములపై భూ భాకాసురుల కన్ను...?అనే శీర్షికతో నేటి దినపత్రిక సూర్య లో ఆ దివారం ప్రచురితమైన కథనానికి వికారాబాద్ జిల్లా బిజపి నాయకుల స్పందించారు. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం మొరంగపల్లి గ్రామ శివారులో గల శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ భూమి వివాదం విషయం గురించి భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి గారు గుడి ఆవరణ సందర్శించి గుడికి సంబంధించిన భూమి యొక్క పూర్తి వివరాలు గ్రామస్తులను పట్టాదారులను భూమి అమ్మిన వారిని కలిసి తెలుసుకున్నారు. ఇట్టి విషయంపై అందరి సూచనల మేరకు దేవాలయ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, పెద్దలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి....



**శామీర్‌పేట,మేజర్ న్యూస్(ఏప్రిల్ 20) :** రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృత్యువాత పడిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... ఆర్‌సీపురంకు చెందిన ఆశాల బేతయ్య(44) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. టీఎస్05యూసీ7349 నెంబర్ గల లారీలో ఇసుకలోడ్ తీసుకుని కాలేశ్వరం నుంచి హైదరాబాద్ వైపు వస్తున్నాడు. మార్గమధ్యలో శామీర్‌పేట పోలీస్ స్టేషన్ సమీపంలోని రాజీవ్ రహదారిపై శామీర్‌పేట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా అతివేగతంగా అజాగ్రత్తగా రోడ్డు పక్కన ఉన్న చెట్లను డీ కొట్టి దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో తలకు, చేతులకు తీవ్రరక్తగాయాలు కావడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తలరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సూర్య www.suryaa.com



## మానవ సేవే మాధవ సేవ..! : మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20): సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు సాటి మనిషికి సేవ చేయాలనే ఆలోచన కలిగి ఉండాలని, మానవ సేవ మాధవ సేవతో సమానమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బీఆర్ఎస్ నాయకుడు కొండ మల్లేష్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరగడంతో సాటి మనిషికి తనవంతుగా ఎంతో కొంత సేవ చేయాలనే దిశగా మల్లేష్ చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమం తక్కువ ఖ ర్చుతో ఎక్కువ మానవత్వాన్ని చాటుతుందన్నారు. నిత్యం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవారు, ప్రయాణికులు, పాదచారులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని. ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ పౌరులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. మానవ జీవన గమనంలో ఏదీ శాశ్వతం కాదని బ్రతికుండగా చేసిన మంచి పనులే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జెడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ నరేందర్, మాజీ వైస్ చైర్మెన్ నటరాజ్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కానుగు అనంతయ్య, నాయకులు చెట్ల జంగయ్య, రంగంపల్లి ఆంజనేయులు, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, జర్పుల సుధాకర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పట్ల బీజేపీ పార్టీ చేస్తున్న వివక్షతజై

### బాపు...జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 20): బడంగ్ పేట్ మాజీ మేయర్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సరూర్నగర్ డివిజన్ అంబేద్కర్ నగర్లో ఇంటింటి ప్రచారం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సరూర్నగర్ అంబేద్కర్ నగర్లోని ఇంటింటి ప్రచారాన్ని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాతా నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాజ్యాంగం విధి విధానాల పట్ల భారతీయ జనతా పార్టీ చేస్తున్న వివక్షతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జై బాపు జై భీమ్ జై జై సంవిధాన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి అన్నారు. ఈ కార్యక్రమాలను యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ కార్యకర్తల బాధ్యతతో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బి ఎం సి మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు నేతలు కార్యకర్తలు



తదితరులు పాల్గొన్నారు.

## జంగమోల్ల స్మశాన వాటిక స్థలం కూడా వదలని కబ్జా కోరులు

### చౌదరి గూడ మండల ము లోని తుం పల్లి గ్రామ శివారులో వెలుగు చూసిన వైనం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్:21): జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని తుం పల్లి గ్రామ శివారులో గల సర్వే నంబరు 161. లో గల చౌదరి గూడెం మండలానికి చెందిన జంగమొల్ల స్మశాన వాటికకు అప్పటి నైజం పాలనలో 35. గుంట ల భూమిని కేటాయించిందని స్మశాన వాటిక బాధితులు శివపూజ శంతలింగం, శివపూజ ప్రభాకర్. మఠం రాజశేఖర్. జంగం మల్లేష్ లు తెలిపారు. ప్రభాకర్ మాట్లాడు తు ఇక్కడ 4. తారల నుండి ఇక్కడే స్మశాన వాటిక ను వడుకుంటున్నమని ఆయన తెలిపారు. శనివారం నాడు స్థాని కా ఎం అర్ ఓ కర్యల యం లో పిర్యాదు చేశామని ఆయన అన్నారు. ప్రస్తుతం 35. గుంట ల భూమికి గాను 20. గుంట ల భూమి ఉందని ఆయన తెలిపారు. ఇంకా 15. గుంట లని అమ్మిన భూ కబ్జా కోరు అని ఆయన అన్నారు. గత వారం రోజులుగా హైద్రాబాద్ లో నీ నారాయణ గూడ లో 161. సర్వే నంబరు కు టి పన్ తెచ్చి ప్రైవేట్ సర్వేయర్ తో భూమి కొలతలు చేయగా 20. గుంట లని, మిగతా 15. గుంట ల భూమిని అమ్ముకొన్నడని ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి మా స్మశాన వాటిక స్థలం మాకు ఇప్పించగలరని బాధితులు కోరుతున్నారు. ఇంకా పూర్తి వివరాలు తొందరలో మి ముందుకు!!!!.

## ఆత్మీయంగా కుటుంబ సమ్మేళనం

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20): ఉరుకుల పరుగుల సమాజంలో ఒకరినొకరు పలకరించుకోవడానికి తీరకలేని రోజుల్లో ఆత్మీయ కుటుంబ సమ్మేళనం జరుపుకోవడం సంతోషంగా ఉందని గాజుల తిరుపతి, గాజుల రమేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తామంతా రాంరెడ్డిపల్లి గ్రామం ఊర్కొండ మండలం నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వారమని తెలిపారు. ఉద్యోగ రీత్యా వివిధ ప్రాంతాలు స్థిరపడిన తామంతా ఆదివారం మైసిగండిలో ఆత్మీయ కుటుంబ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి తమ 150 మంది కుటుంబ సభ్యులకు ప్రతి సంవత్సరం కలుస్తూ ఉంటామని తెలిపారు. ఇలా తమ కుటుంబ సభ్యులంతా ఒకరినొకరం కలుసుకోవడం వల్ల ఆత్మీయ అనుబంధాలు పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల చెన్నయ్య కుమారుడు తిరుపతి కుటుంబ సభ్యులు, గాజుల సత్యనారాయణ, కుమారుడు రమేష్, కుటుంబ సభ్యులు, గాజుల కిష్టయ్య, కుమారులు గాజుల



చెన్నయ్య, నారాయణ, ఆంజనేయులు, అనంతస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డోలారోహణ కార్యక్రమంలో పాల్గొనిచిన్నారుని ఆశీర్వదించిన నాయకులు



చిన్నారుడిని ఆశీర్వదిస్తున్న సూర్య దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గణేష్ పాత్రికేయులు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20) : ఆమనగల్లు పట్టణంలోని మానస గార్డెన్లో ఏర్పాటుచేసిన శైలజ పృథ్వీరాజ్ దంపతుల చిన్నారుని డోలారోహణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టాస్క్ సి ఓ ఓ ఐక్యత, ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక ప్రతినిధి గణేష్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్, మాడుగుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కాసుల వెంకటేష్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్నారుడిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాడుగుల సూర్య దినపత్రిక విలేకరి రాచాలపల్లి నర్సింహ అరుణ దంపతులు, రాజ్ కుమార్ వివిధ దినపత్రిక విలేకరులు సైదులు, తోకల శ్రీనివాస్, చంద్ర శేఖర్, లక్ష్మణ్, తిరుపతయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించారు.

## సీఎం సహాయ నిధి సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 20): మెరుగైన వైద్యకోసం అవసరమైన ఆర్థిక సహాయం పొందడానికి అందించే సీఎం సహాయ నిధి సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని నేదునూరు గ్రామానికి చెందిన లబ్దిదారులు పి.శోరిల్లు 60 వేలు,కే.సంతోష 29 వేలు, కే.యశోద 19,500 రూపాయలు,కే.యాదిరెడ్డి 10 వేల రూపాయలు చెక్కులను ఆదివారం రామకృష్టారెడ్డి అందించారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పర్కిటీ మనోహర్, సీనియర్ నాయకులు చౌలపల్లి యాదయ్య, ఎండి సలావుద్దీన్, నల్లి శ్రీధర్, ఎండి.నయింబేగ్, పి.లక్ష్మణ్, ఎండి ఇబ్రాహిం, ఏ.నాగేష్, ఎండి మున్న, మర్ల అంజనేయులు, మిద్దె గణేష్, దేవరకొండ చంద్రమౌళి, ఎస్.రాజు, పరశురామ్, జగన్, ఎండి సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన కమిటి ఎన్నిక



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20): మణికొండ మున్సిపల్ పరిధిలోని కురుమ సంఘం నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కమిటి ఎన్నికల అధికారిగా కురుమ సంఘం చైర్మన్ బి.జైహింద్‌రావు, వైస్ చైర్మన్ బి. మల్లేష్, గండిపేట మండల కురుమ సంఘం అధ్యక్షులు ఈ.యాదయ్య ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షునిగా డి. బాబు,బి.శంకర్, సి. బీరప్ప పోటీ చేయగా అధ్యక్షులుగా చిలుకూరి బీరప్పని ఎన్నుకున్నారు. కురుమ సంఘం అధ్యక్షునిగా చిలుకూరి బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా ఈ. వెంకటేశ్, కోశాధికారిగా ఎన్. గణేష్, కమిటి సభ్యులు జె. లక్ష్మయ్య, బి. శంకర్, బి.ఆంజనేయులు, బి.రమేష్, బి.రాజు, బి.అజయ్, జె.సిద్దప్ప, డి. లక్ష్మణ్‌ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులుండవు..

# పన్నులు కట్టరు......

- యథేచ్ఛగా ఇటుక బట్టీల దందా
- ప్రభుత్వ ఆదాయానికి గండి..
- నాలా లేకుండా రైతుబంధు నిధులు స్వాహా
- లక్షలలో ప్రభుత్వ, పన్నుల ఎగవేత
- మైనింగ్, రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులెక్కడ.. ?





కాల్చడానికి సిద్ధంగా ఉన్న ఇటుక బట్టి.

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):** కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చే వ్యాపారం చేసుకుంటూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా ఇటుక బట్టీలు నిర్వహణ సాగిస్తున్నారు. వీరికి ఎలాంటి అనుమతులు లేకపోయినా అధికారులు కన్నెత్తి చూడటం లేదంటే ముడుపులు భారీగా అందుతున్నాయి అనడంలో సందేహం లేదు. ఇటుక తయారీ కేంద్రాలు ఊరికి సమీపంలో ఉండటం వల్ల తయారీ కోసం నిల్వ ఉన్న బూడిద, వరిపొట్టు, పొగ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పొగ పీల్చిన వారికి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించి, అనుమతి లేకుండా, విచ్చల విడిగా పుట్టుకొస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా ఏర్పాటు అవుతున్న ఇటుక బట్టీలను అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఇటుక బట్టీల నుండి వెలబడుతున్న పొగ.

పన్నులు చెల్లించకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారు.....

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో కోట్ల రూపాయాల ఆదాయం సమకుర్చే వ్యాపారం చేసుకుంటు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకొకుండా ఇష్టానుసారంగా ఇటుకల బట్టీలు నిర్వహణ సాగి స్తున్నారు. మండల పరిధిలో కుల్కచర్ల , రాంరెడ్డి పల్లి, పటేల్ చెరువు తండా, ఘనపూర్, అంతా రం, పుట్టా పహాడ్ , గండి చెరువు, శివా రులలో కొందరు వ్యాపారులు అటవీ భూములు ప్రభుత్వ భూములలో, అంతేకాకుండా సాగుభూములను లీజ్ కు తీసుకొని ఇటుకల బట్టీలు నిర్వహణ చేస్తున్నారు. ఇటుక బట్టీల నిర్వహణకు గ్రామ పంచాయితీ అనుమతి, నాలా, మైనింగ్, విద్యుత్ శాఖ, అటవీ శాఖ, కాలుష్యం అధికారుల అనుమతి. లేబర్ అధికారుల అనుమతి తీసుకొని ఇటుకల బట్టీల నిర్వహణ సాగించాలి. కానీ ఏళ్ల తరబడి బట్టీల వ్యాపారం చేస్తున్న నిర్వహకులు నిబంధనలు పాటించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. సాగు భూములను నాలా (నాన్ అగ్రికల్చర్) గా మార్చకుండా వ్యాపారం చేస్తు న్నారు. అంతేకాకుండా అటు బట్టీల వ్యాపారంతో పాటు వ్యవసాయ భూములుగా చూపుతూ రైతుబంధు నిధులు కూడా కాజేస్తున్నారు.



ఇటుకల తయారీకి నిలువ చేసిన మట్టి

కనిపించని సంబంధిత అధికారుల తనిఖీలు..

కోట్ల రూపాయాల లో సాగుతున్న ఇటుకల బట్టీల వ్యాపారం వైపు రెవె న్యూ, విద్యుత్, కాలుష్యం, లేబర్ అధికారులు కన్నెత్తి చూడటం లేదు. అనుమతులు,నిబంధనల విషయమై అధికారులు కనీసం తనీఖీలు కూడా చేయడం లేదు. దీనివలన వ్యాపా రులు అంచెలంచలుగా విస్తీర్ణం చేసు కుంటున్నారు. సుమారు 20, సంవ త్సరాలుగా అనుమ తులు లేకుం డానే కొన సాగుతున్న, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకొవడం లేదని ప్రజలు అవేదన. బట్టీల నిర్వహణలో లోపాలను గుర్తించి చర్యలు తీసుకో వడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారుల నుంచి నెల వారీ మాముళ్లు అం ద జే స్తు న్నా ర నే విమర్శలు ఉన్నాయి. ఒకవేళ మైనింగ్ కాలుష్యం అధికారులు తనిఖీలకు వచ్చిన వారికి సరిపడు మర్యాదలు చేసి పంపుతున్నారనే ఆరోపణలున్నాయి.

**దట్టమైన పొగల ద్వారా అనారోగ్యానికి గురవుతున్న ప్రయాణికులు .....**

ప్రధాన రహదారుల పక్కనే బట్టీలు ప్రజల అవస్థలు. మండల కేంద్రంలో నిర్వహించే బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారి పక్కన నిర్వ హిస్తున్నారు. దీనివలన బట్టీల నుంచి వెలువడే బుడిద, పొగ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిగి నుండి మహబూబ్ నగర్ వెళ్లేందుకు ప్రధాన రహదారి కావడం వలన ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. బుడిద కళ్ల లో పడి అనారోగ్యానికి గురైతున్నారు. ఇప్పటికైన అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘట్‌కేసర్ లో అక్రమ నిర్మాణాల జోరు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 20):** అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలమవుతున్నారు. అనుమతులకు విరుద్ధంగా సెల్లార్లు, అదనపు అంతస్తులు నిర్మిస్తున్న అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఫిర్యాదులు వస్తే నోటీసులతో సరిపెడుతూ నిర్మాణదారుడు నుండి ముడుపులు అందుకొని నిబంధనలకు పాతర వేస్తున్నారు. గత కొన్నాళ్లుగా అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లిన దాఖలాలు లేవు. అక్రమ నిర్మాణాలపై తమ చేతిలో ఏమి ఉండదని చర్యలకై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని కాలయాపన చేస్తూ యదేచ్ఛగా సాగేందుకు సహకరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు సాగితేనే కదా జేబులు నింపుకోవచ్చన్న విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో చేతివాటం గట్టిగానే పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక టౌన్ ప్లానింగ్ అధికారి వారంలో తనకు ఇష్టం ఉన్న మూడు రోజులు వచ్చి వెళ్తుండడంతో కార్యాలయానికి వచ్చే సందర్శకులు అయోమయానికి గురవుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి టౌన్ ప్లానింగ్ విభాగం తీరు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారా లేక తమకేం పట్టనట్లు వ్యవహరిస్తారా చూడాలి మరి.

## ఆత్మీయత వెల్లివిరిసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### కొల్తూరు జడ్పీ హైస్కూల్‌లో 2009%-%10 బ్యాచ్



ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (ఏప్రిల్, 20):** జీవిత రసవత్తర ప్రయాణంలో అలుపెరుగని శ్రమతో ముందుకెళ్తున్న తరుణంలో... విద్యార్థి దశలోని మధురస్మృతులను పునఃస్మరించుకునే అవకాశంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిలిచింది. మూడు చింతలపల్లి మండలంలోని కొల్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2009%-%10 విద్యాసంవత్సరం పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయురాలు, రిటైర్డ్ ఎంఈఓ వసంతకుమారి మాట్లాడుతూ... “ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు మానవ సంబంధాలను బలపరచడమే కాక, మళ్లీ విద్యార్థి దశను తలపెట్టి జీవితం పట్ల ఒక కొత్త దృక్పథాన్ని ఇస్తాయి” అన్నారు.ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పూర్వ విద్యార్థులు తమ ప్రియ ఉపాధ్యాయులకు పూలదండలు వేసి, శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఉపాధ్యాయులు తిరుమలేష్, గోపాల్ చారి, మహావీర్ సింగ్, వెంకట నరసయ్య, ఆనంద్, జోషి, విజయలక్ష్మి, రమాదేవి, హారతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా సత్యనారాయణ వ్రతం.....

### శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20) :** కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షులు జన్నప్ప ఇంటిలో ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సత్యనారాయణ వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.... సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తే కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతున్ని కోరినారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రి శ్రీనివాస్, కాంట్రాక్టర్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,రాము, హరీశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మల్లప్ప, శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాసనం మల్లారెడ్డి జే.మహేష్, పురుషోత్తం రండి జగదీశ్వర్, నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్,పందరి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
21 ఏప్రిల్ 2025

# భక్తి శ్రద్ధలతో భగవంతుని ప్రార్ధించిన క్రైస్తవ సోదరులు

## శుభశుక్రవారం క్రైస్తవులకు పవిత్ర దినం..... డిస్ట్రిక్ సూపర్డెంట్ విజయ రావు







మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18 )ఏసుక్రీస్తు మరణించిన దినాన నీ పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రామంలో క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం గుడ్ ఫ్రైడే ను జరుపుకున్నారు ఈ సందర్భంగా మొయినాబాద్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ విజయ రావు మాట్లాడుతూ... ప్రపంచంలో సమసమాజ స్థాపన కొరకు దేవుడే మానవుడై జన్మించి శాంతిని బోధిస్తూ పాపపరిహారార్థం తన ప్రాణాలు పణంగా పెట్టిన రోజుని శుభశుక్రవారం అంటారు భూమి మీద పాపం అరాచకాలు ఎక్కువై మానవ మనుగడ విచ్చలవిడిగా ప్రవర్తిస్తూ సృష్టికర్తను మరిచి సృష్టిని పూజిస్తున్న సమయంలో సుమారు 2000 సంవత్సరాల క్రితం దేవుడే ఏసుక్రీస్తు గా జన్మించి దేవునికి మనిషికి ఉన్న అగాధాని తొలగించి మనిషిగా మరణించిన రోజును గుడ్ ఫ్రైడే అని ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే శుభశుక్రవారం అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మెథడ్ చర్చ్ సభ్యులు టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ బ్రదర్ సునీల్ బ్రదర్ సంజయ్ షాబాద్ రాజు షాబాద్ ప్రవీణ్ ప్రశాంత్ చేగురి శ్రీనివాస్ పూసల పరమేష్ దిలీప్ మెథడిస్ట్ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టోనీ అండ్ గైయ్ హెయిర్ డ్రెస్సింగ్ షాపు ప్రారంభించిన మాజీ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 20):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన టోనీ అండ్ గైయ్ హెయిర్ డ్రెస్సింగ్ షాపును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అదివారం ప్రారంభించారు. షాపు యాజమాన్యులు విచ్చేసిన అతిధులను శాలువాతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బచ్ పన్ స్కూల్ చైర్మన్ చిగిరింత తిరుపతి రెడ్డి, నాయకులు,షాప్ యజమాన్య బంధుమిత్రులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ లో మూడు రోజుల పాటు బీజేపీ ఆధ్వర్యంలో చలో బస్తి కార్యక్రమం

## బిజెపి క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 20) : ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో దేశం సుభిక్షంగా ఉందని బీజేపీ క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు వచ్చే మూడు రోజుల్లో చలో బస్తి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.బీజేపీ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీజేపీ పార్టీ అత్యధిక మెజారిటీ సాధించే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో బడుగు బలహీన వర్గాలు ఎంతగానో మోస పోయారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది ఏమీ లేదని, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి కొండ్రు పురుషోత్తం, మున్సిపల్ మాజీ అధ్యక్షులు తూళ్ల నరసింహ గౌడ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సానేం అర్జున్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి, నోముల కార్తిక్, పలుస శ్రవణ్ గౌడ్, కరాడి అనిల్ కుమార్, కొమ్మిరిశెట్టి బిక్షపతి, సామల యూసుఫ్ రెడ్డి, కొలోన్ రవీందర్ రెడ్డి, మాడుగుల బాల కృష్ణ గౌడ్, నాయిని సంజీవ్ రెడ్డి, నాగరాజు, మల్లెల రమేష్, విశాల్ గౌడ్, సురేష్, సాగర్,కుంభం శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## –చేవెళ్ల ఫైర్ స్టేషన్ అధికారి రవీందర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20) ః అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఫైర్ స్టేషన్ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం చేవెళ్ల ఫైర్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 14నుంచి 20వరకు బస్‌స్టేషన్, నివాస ప్రాంతాలు, హోటళ్లు, పరిశ్రమలు, సినిమాహాళ్లు, రద్దీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించి ఆస్తి, ప్రాణానష్టం జరగకుండా ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. అగ్నిప్రమాదం ప్రాథమిక దశలో ఉన్నప్పుడు సమయ స్పూర్తితో వ్యవహరించి అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. వేసవి నేపథ్యంలో అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మ్యాన్ పి.ప్రశాంత్‌కుమార్, ఆపరేటర్ ఎం.సాయి, ఫైర్ మ్యాన్ ఎండీ యూసుఫ్, జి.సురేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు పాలనలో తనదైన మార్క్ : టిడిపిపోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20): ఏపి సీఎం చంద్రబాబు నాయుడి పాలనలో తనదైన ప్రత్యేకత ను కలిగిఉంటారని, ప్రజా సంక్షేమం కోరే చంద్రబాబు వంటి నాయకులు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రామేశ్వరంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. విన్నూత్న సంస్కరణలు తేవడంలో చంద్రబాబు దిగ్గజుడని ఆయన అభివర్ణించారు. చంద్రబాబు జీవిత కాలంలో దాదాపుగా 47 ఏళ్ళుగా క్రియాశీల రాజకీయాలలో కొనసాగుతున్నారన్నారు. సామాన్య రైదు కుటుంబంలో పుట్టిన ఆయన 28 ఏళ్ళ వయస్సులోనే మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారని, 30 ఏళ్ల వయస్సులో మంత్రిగా, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో రైతుబజార్లు, జన్మభూమి, ఈసేవ, ఇంటర్‌లో మూడు ప్రశ్నపత్రాల విధానం, ఇంజనీరింగ్ కాలేజిల పెంపు,సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెన్స్, విపత్తుల సమయంలో ముఖ్యమంత్రిగా స్వయంగా క్షేత్రస్థాయిలోనికి వెల్లి అక్కడే రాత్రింబవళ్లు తిష్టవేసి పరిస్థితులను చక్కదిద్దిన విషయాలు గుర్తుకువస్తాయన్నారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రజల కోసం జైలు జీవితాన్ని అనుభవించిన గొప్పవ్యక్తి చంద్ర బాబునాయుడు అని కొనియాడారు. శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారిలో మాజీ ఎంపిపి చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, బూర్గుల కుమార్‌గౌడ్, గంధం ఆనంద్, వెంకటయ్య, బాబునాయక్, అనంతయ్య, భాస్కర్ గౌడ్, యాదగిరి, శంకరయ్య, మేడిగ శ్రీనివాస్, జనార్దన్, శ్రీను, బక్కని జగన్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం. చంద్రబాబు జన్మదిన వేడుకలు



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)ః ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని కాకతీయ సేవా సమితి వారు పంచవటి కాలనీలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ కె. రామక్రిష్ణారెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ కాకతీయ సేవా సమితి అధ్యక్షులు కమ్మ బ్రహ్మాజీ, నార్సింగ్ మర్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధొళు శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్‌కుమార్, లక్ష్మయ్య, విజయ్‌రెడ్డి, కాకతీయ సేవా సమితి నాయకులు లక్ష్మీనారాయణ, మాల్యాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు వద్దు పాఠశాల ముద్దు!

## పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యమవుతున్న లక్ష్మాపూర్ పూర్వ విద్యార్థులు



విద్యార్థులతో పూర్వ విద్యార్థి మధు కృష్ణ

**షామీర్ పేట,మేజర్ న్యూస్, (ఏప్రిల్,20):** పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంటే పార్టీలు, జల్సాలకి మాత్రమే కాదు... చదివిన పాఠశాలకు ఋణం తీర్చే నూతన దిశగా మలుపు తిరిగింది మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతల పల్లి మండలం లక్ష్మా పూర్. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. పాఠశాలలోనే చదివిన యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ ఆధ్వర్యంలో ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమం రూపుదిద్దుకుంది."ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య హక్కు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిన మనమంతా ఇప్పుడు ఆ పాఠశాల అభివృద్ధికి తగినంత చేస్తే, అది నిజమైన ఋణస్వీకారం అవుతుంది" అంటున్నారు మధుకృష్ణ.పాఠశాల అభ్యున్నతికి ముందుగా కంప్యూటర్, ప్రింటర్ విరాళంగా అందించిన మధుకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థుల అవసరాలను గుర్తించారు. డిజిటల్ నైపుణ్యాల కోసం విద్యార్థులకు టెక్నాలజీ పరిచయం చేసే ఈ పథకాన్ని ప్రారంభించారు.ఇతర పూర్వ విద్యార్థులు కూడా తనను ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధిలో పాల్గొన్నారు.వంటగదికి షెడ్ నిర్మాణానికి నారా శ్రీనివాస్ ఆఫీస్ ఫర్నిచర్ కోసం పెద్ది సత్యం క్లాస్ రూమ్ డైరీస్ అందించిన సింగం పవన్ కుమార్ పత్రిక ప్రచురణకు పారుపల్లి నాగరాజు ఇంటర్నెట్ వృద్ధికి ముకుందా రెడ్డి ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రెడ్డి, ఉపాధ్యాయులు అనిత, వినోద్, గంగిశెట్టి శ్రీనివాస్, యెర్ర కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులన్నీ పూర్తైన తర్వాత, పాఠశాల ఆవరణలోనే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నారు.

## ఘనంగా ఏపీ సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు...



కేక్ కట్ చేసి చేసి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య.

**పరిగి. మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 20).** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా పరిగిలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు టిటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి, పరిగి మండల మాజీ జడ్పీటీసీ చంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పై. చంద్రయ్య మాట్లాడుతూ.... 75 వ పుట్టినరోజు జరుపుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు హృదపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాలకే కాదు దేశానికే గర్వకారణమన్నారు. చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని ముందు చూపుతో ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. హైదరాబాద్ అంటే ఒకప్పుడు చార్మినార్ అని చెప్పుకునేవారని నేడు మాత్రం హైటెక్ సిటీ కోసం మాట్లాడుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని అన్నారు., హైదరాబాద్ ఐటి సిటీగా ఎంతో ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్, పరిగి మండల నాయకులు చిన్నయ్య, నర్సిరెడ్డి, బాల్ రాజ్, సాయి రాకేష్, దోమ మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### - మాజీ మంత్రి తన్నీర్ హరీష్ రావు

**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20) :**



హరీష్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాచవాని సింగారం మాజీ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలలోకి తీసుకవెళ్ళి పార్టీ అభ్యునతికి కృషి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీర్ హరీష్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కాచవాని సింగారం మాజీ సర్పంచ్ కొంత వెంకట్ రెడ్డి ఆదివారం తన అనుచరులతో కలసి బీజేపి పార్టీని వీడి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘట్ కేసర్ ఔటర్ టోల్ గేట్ వద్ద హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ ఎంపిటీసి మంకం రవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)**



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాలలో ఆదివారం ఒక్కటై కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో స్నేహితుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు. పోటా పోటీగా ఫొటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అనంతరం విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు రాజు నాయక్, భాస్కర్, రాములు, కొర్ర రాజు, శ్రీను, బాల్ రామ్, జంగయ్య, శీను, లాలూ నాయక్, చందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ పార్క్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి...

### పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్......



జాఫర్ పల్లి అర్బన్ పార్క్ లో మార్నింగ్ వాక్ చేస్తున్న పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20).ం** అర్బన్ పార్క్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి అన్నారు. పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామంలో రూ.4 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన అర్బన్ పార్క్ లో పరిగి వాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరూ అర్బన్ పార్క్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రోజు ఉదయం ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఇది శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరుస్తుందని రోగాలను నివారిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం

### టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 20**



అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిది అని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఆదివారం మాజీ కార్పోరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ తో కలిసి లబ్ధిదారులైన అంకిరెడ్డి నర్సింహ్మారెడ్డికి రూ.60,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శివ యాదవ్ ,చింతల శ్రీనివాస్ రెడ్డి ,హరిపాల్ రెడ్డి గారు,మల్లారెడ్డి ,గాంధీ,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి....

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20):** గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ రంకుల మసీదు నుంచి దుద్యాల మండలం సమీకృత భవన సముదాయం వరకు 3.6 కిలోమీటర్ల మేర రూ.4 కోట్ల 98 లక్షలతో బీటీ రోడ్డు పనులను పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, మల్లేశం, భీములు, దాము, ఆంజనేయులు, ఖాజా, ముజీబ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## నేడు భూభారతి చట్టంపై మేడ్చల్ లో అవగాహన సదస్సు

### మంత్రి పొంగులేటి, కలెక్టర్ గౌతం హాజరు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్, 20):** భూభారతి చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు మేడ్చల్ జిల్లాలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. సోమవారం (ఏప్రిల్ 21) సాయంత్రం 5 గంటలకు మేడ్చల్ టౌన్‌లోని అధ్వెల్లి " జీఎన్ఆర్ కన్వెన్షన్ " హాల్ వేదికగా ఈ సదస్సు జరగనుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ %ౖ% సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా భూభారతి చట్టం ద్వారా భూముల రికార్డుల నిర్వహణలో పారదర్శకత, వేగవంతమైన సేవలందించడం, భూస్వామ్య హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై అధికారులు ప్రజలకు వివరించనున్నారు.మేడ్చల్ ఉమ్మడి మండలానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని రెవెన్యూ అధికారులు కోరారు.

# భక్తి మార్గంతో మానసిక ప్రశాంతత

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీర్ హరీష్ రావు
- పోచారంలో వైభవంగా పోచమ్మ, ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ట
- అమ్మవార్లను దర్శించుకున్న మాజీ మంత్రులు తన్నీర్ హరీష్ రావు, చామకూర మల్లారెడ్డి


అమ్మవార్లను దర్శించుకున్న మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి.

**ఘట్ కేసర్ రూరల్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 20) :**
భక్తి మార్గం, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీర్ హరీష్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామంలో పోచమ్మ, ఎల్లమ్మ ఆలయంలో స్థానిక మాజీ కౌన్సిలర్ బద్దం మమతా జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు పోచారం పొలిమెర నుండి భారీ కాన్వాయితో ఘణ స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ దేవతలను భక్తి శ్రద్దలతో కొలిచినప్పుడే పచ్చటి వంటలతో ప్రజలకు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అన్నారు. యాచించిన ప్రతి ఒక్కరికి తనకు సాధ్యం అయిన సహకారం చేసినవారే నిజమైన మానవునిగా గుర్తింపు పొందుతారని చెప్పారు. ప్రతి మానవుడు తన నిత్యజీవితంలో భాగంగా భగవంతుని ఆరాధించడం ద్వారా మానసిక ప్రశాంతత కలిగి ఉండడంతో పాటు అనుకున్న కార్యాలను నెరవేర్చుకోగలుగుతారని వెల్లడించారు. దైవభక్తితో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కొంత సమయం దేవునికి కేటాయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి, పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మందడి సురేందర్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, సహకార సంఘం డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, మాజీ సర్పంచ్లు ఓరుగంటి వెంకటేష్ గౌడ్, కొంతం వెంకట్ రెడ్డి, వంగూరి శివశంకర్, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటీ బాల్ రెడ్డి , ఎస్.వై.ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, నర్రి కాశయ్య, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, బొక్క విష్ణువర్ధన్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


అమ్మవార్లను దర్శించుకున్న మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లారెడ్డి.

# 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

**బంటారం: మేజర్ న్యూస్ బంటారం (ఏప్రిల్ 20)**
మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఆదివారం 1999-2000 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయులతో విద్యార్థులు చేసిన అల్లరి చేష్టలు వారితో గడిపిన క్షణాలను మధురమైన జ్ఞాపకాలను అందరితో పంచుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులను చూసి ఆనందం వ్యక్తం చేశారు . అప్పటి విద్యార్థులతో వారు చేసిన కృషి వారి అనుభవాలను పంచుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులైన వెంకట్ ధర్మచక్రా, అంజలయ్య జర్నలిస్ట్, సంజీవరెడ్డి, బాల్ రెడ్డి వారి మిత్ర బృందం వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి 25 సంవత్సరాల క్రితం నాటి మిత్రుల సమాచారాన్ని సేకరించి వాట్సాప్ గ్రూప్ ద్వారా అందరినీ కలపడం గొప్ప విషయమని ఈ సందర్భంగా వారు అభినందించారు. బంటారం గ్రామంతో మాకు ఎంతో అనుబంధం , ఆత్మీయత ఉందని ఆ క్షణాలను మళ్లీ గుర్తు చేసుకోవడం మాకు మరచిపోలేని రోజు అని వారు గుర్తు చేశారు. అనంతరం వచ్చిన ఉపాధ్యాయులు రమాపతి, శ్రీనివాస్, గోపాల్, సత్యనారాయణ, బాలయ్య లను శాలువా కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల మిత్ర బృందం, పూర్వ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

**ఇటీవల చనిపోయిన తోటి మిత్రుడు రవీందరర్ కుటుంబానికి ఆర్థిక భరోసా :**
బంటారం మండల కేంద్రానికి చెందిన బి రవీందర్19 99 -2000 బ్యాచ్ మిత్ర బృందం సభ్యుడు ఇటీవల ఆయన అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబంలోని భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు వారి కుటుంబానికి చిన్ననాటి మిత్ర బృందం , ఆనాటి ఉపాధ్యాయ బృందం తరపున 56 వేల రూపాయలు రవీందర్ కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి అందివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అందరితో కలిసి మెలిసి ఆప్యాయంగా ఉండేవాడని ఈ సందర్భంగా రవీందర్ ను గుర్తు చేసుకున్నారు . మిత్ర బృందంలోని సభ్యులు భవిష్యత్తులో వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం అయినా చేయడానికి తాము ముందుంటామని వారికి భరోసాను కల్పించారు.




# అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమాన ఫలాలు....

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పెట్,మేజర్ న్యూస్(ఏప్రిల్ 20):**
బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే పేద బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు లభించి దేశ ప్రపంచంలోనే అభివృద్ధి దిశగా పయనిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సయ్యద్ అలీపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భారత రాజ్యాంగం ద్వారానే దేశంలో పరిపాలన నడుస్తుందని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే కుల వివక్ష అంటరానితనం అన్ని పారదోలి అన్ని వర్గాల ప్రజలకు సరైన మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి, నాయకులు కొండల్ రెడ్డి, సురేందర్, సుభాష్ గౌడ్ ,మహంత్ స్వామి, ఏ జాజ్ పటేల్ ,చంద్రన్న, ఎస్సీ సెల్ కృష్ణ ,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జైపాల్, యూత్ అధ్యక్షులు సుభాష్ ,ఆయా గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాలు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.




# బహుజన రాజ్యాధికారమే" లక్ష్యంగా పోరాడాలి

- బహుజనులు బానిసత్వాన్ని వదిలేయాలి
- అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 20**



బహుజన రాజ్యాధికారమే" లక్ష్యంగా పోరాడాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 322వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బండారి స్వామి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అయన మాట్లాడుతూ దళిత,బహుజనులు బానిసత్వాన్ని వదిలి,రాజకీయ పార్టీలను నమ్మి మోసపోకుండా, బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి బహుజన బిడ్డ నడుము కట్టి,పిడికిలి బిగించాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఎన్నికల సమయం రాగానే ప్రతి రాజకీయ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జపం చేస్తూ ఓట్లు దండుకుని, గద్దెనెక్కగానే అంబేద్కర్ ఆశయాలు, ఆకాంక్షలు విస్మరిస్తున్నారని, ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన సొంత కుటుంబ సభ్యులకు లేదా గుప్పెడు జనం ఉన్న అగ్రవర్ణాలే కీలక పదవులు అనుభవిస్తు దళిత బహుజనలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ఇకనైనా బహుజనులు చైతన్యవంతం కావాలని, ప్రతి బహుజనుడు పార్టీలు పక్కకు పెట్టి బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపతి రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు,నత్తి దర్శన్,కామగల బాబు,మైసగళ్ళజానీ,సిల్ల అంజయ్య,గరుగుల యాకయ్య, బండారి సాయి,ఏసు రాజు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ?

# నిర్లక్ష్యం... పెను ప్రమాదం



- అతివేగమే ప్రమాదాలకు కారణం
- మనిషి వాహనంపై.. మనసు ఫోన్లో..
- కొంపముంచుతున్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రయాణం
- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20) :** వేగం కన్న.. ప్రాణం మిన్న.. అతివేగం ప్రాణానికే ప్రమాదకరం.. ఇలాంటి సూచనలు పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఎన్ని పెట్టినా, ఎన్ని తనిఖీలు చేపట్టినా వాహనదారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు ముంచు కొస్తున్నాయి. ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని చూస్తున్న పోలీసులకు సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, నిర్లక్ష్యపు డ్రైవింగ్ పోలీసులకు తలనొప్పిగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ నిండు ప్రాణాలు కోల్పోయి కుటుంబసభ్యులకు, ఆత్మీయులకు తీరని దుఃఖం మిగులుస్తున్నారు. ఇటీవల రాంగ్‌రూట్, నిర్లక్ష్య చోదనం, హెల్మెట్ లేకుండా



డివైడర్ ఢీ కొని ప్రమాదానికి గురైన నూతనకల్ గ్రామానికి చెందిన సద్ది విప్లవ్ రెడ్డి వాహనం(ఫైల్ ఫోటో)

వాహనాలపై దూసుకెళ్లడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. సెల్‌ఫోన్‌లో మనసు పెట్టి వాహనాలు నడుపుతుండడంతో పక్కనా, ముందు ఎవరొస్తున్నారో గమనించే అప్రమత్తత తక్కువగా ఉంటుంది. చాలామంది ఇయర్ ఫోన్లు పెట్టుకొని మాట్లాడుతుంటారు.



హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నలుగురు మైనర్ యువకులు (ఫైల్ ఫోటో)

మరికొందరైతే ఫోన్ ఒక చేతిలో, స్టీరింగ్ లేదా హ్యాండిల్ మరో చేతితో పట్టుకొని డ్రైవింగ్ చేస్తుంటారు. దాదాపుగా 35 ఏండ్లలోపు వాహనదారులే ఇలా కనిపిస్తున్నారు.

**రాంగ్ రూట్ లో ప్రమాదకరం :**

యూటర్న్ దూరంగా ఉండటంతో వాహనదారులు రాంగ్‌రూట్‌లో వాహనాలు నడుపుతూ ట్రాఫిక్



ప్రమాదానికి గురైన కారును రోడ్డుపై నుంచి తొలగిస్తున్న పోలీసులు (ఫైల్ ఫోటో)



ఆదివారం సాయంత్రం ప్రమాదానికి గురైన నిజామాబాద్ కు చెందిన కారు

నిబంధనలను గాలికి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం వెళ్లే సమయం, పెట్రోల్ వృథా అవుతుందని చాలామంది రాంగ్‌రూట్‌లో వెళ్తున్న సమయంలో ఎదురుగా వచ్చేవారు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ.. మహిళలు, పిల్లలను సైతం వాహనాలపై ఎక్కించుకొని రాంగ్‌సైడ్‌లో వెళ్తున్నారు. బైక్‌పై ముగ్గురు, అంతకంటే ఎక్కువగా రాంగ్‌రూట్‌లో అతివేగంతో దూసుకెళ్తున్నారు.

**హెల్మెట్ తప్పనిసరి :**

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కువ శాతం ద్విచక్రవాహనాదారులు తలకు గాయాలై మృత్యువాత పడుతున్నారు. ప్రాణాలు కాపాడటంలో హెల్మెట్ పాత్ర సింహ భాగమని గుర్తించాలి. మన ప్రయాణం ఎంత తక్కువ, దూరమైనా హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి. వెంట్రుకలు ఊడిపోతాయని, దువ్వుకున్న క్రాప్ చెడిపోతుందని, బైక్‌పై వెళుతుంటే అందరూ తన వైపే చూడాలని చాలా మంది యువకులు హెల్మెట్ ధరించడం లేదు.



అతివేగం కారణంగా నిద్రమత్తులో జాతీయ రహదారిపై డివైడర్ ఢీ కొట్టిన సద్ది విప్లవ్ రెడ్డి(ఫైల్ ఫోటో)

## ప్రమాదాల నివారణ అందరి బాధ్యత :

**హనుమాన్ గౌడ్, మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్**



వాహనాదారులు వాహనాలు నడుపుతున్న సమయంలో నిబంధనలు పాటించక పోవడంతోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడితే ఏకాగ్రత దెబ్బతిని వాహనంపై పట్టు తగ్గే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నుంచి కింద పడితే నేరుగా తలకు గాయాలవుతున్నాయి. చాలామంది మృత్యువాత పడుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారు. సెల్‌ఫోన్, మద్యం సేవించి, మైనర్, రాంగ్‌రూట్, ట్రిబుల్ రైడింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం.

## నిబంధనలు పాటిద్దాం...:

- సరదా కోసం అతివేగం వద్దు - వాహనాదారులు ఓవర్‌టేక్ చేశారనే అహం వద్దు.
- బైక్‌పై ఇద్దరికి మించి ప్రయాణం చేయొద్దు. - మలుపుల వద్ద ఓవర్‌టేక్ వద్దు.
- యూటర్న్ తీసుకున్నప్పుడు వెనుక, ముందొస్తున్న వాహనాలను గమనించాలి.
- పిల్లలు డ్రైవింగ్ చేయొద్దు. లైసెన్స్ లేని వారు రోడ్లపైకి వాహనాలతో రావొద్దు.
- రోడ్ల చుట్టుపక్కన ఉన్న గుర్తులు, సంకేతాలు పాటిస్తూ వాహనం నడపాలి.
- మద్యంతాగి వాహనాలు నడుపొద్దు. - సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవింగ్ చేయాలి.



# ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక

**కీసర,మేజర్ న్యూస్, (ఏప్రిల్ 20):**

### సమావేశం నిర్వహించిన కమిటీ సభ్యులు

### హాజరైన మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ హౌసింగ్ పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఆదివారం రోజు సత్యనారాయణ కాలనీ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అనర్హులను తొలగిస్తూ, అర్హులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి,మున్సిపల్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న హక్కుల ఇంటి కలను నెరవేర్చే దిశగా ముందడుగు వేసిందని వారు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో అండే కార్ యాది లాల్



ఆమనగల్లు. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టిడిపి కల్వకుర్తి మాజీ ఇంచార్జ్, నాగర్ కర్నూల్ పార్లమెంటు అడ్ హక్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాది, ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండెకార్ యాదిలాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకల్లో భాగంగా యాదిలాల్ పాల్గొని. ఈ సందర్భంగా కేకు కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజాసేవకు అంకితమై భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని.యాదిలాల్ ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు మరింత సుపరి పాలన అందించేందుకు కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారని. ఆయన చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం పథకాల ను ప్రశంసించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి హైదరాబాదును దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన ఘనత చంద్రబాబు దేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహ, అరవింద్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ కనకమేడల రవీందర్ కుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కొల్లగడ్డ ప్రసన్న, నల్లారి నర్సిరెడ్డి, నర్సింహులు తదితరులు ఉన్నారు.

# గాలివాన భీభత్సం నేలకొరిగిన బొప్పాయి తోట



కందుకూరు, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 20): మండలంలోని లేమూర్‌లో గాలివాన భీభత్సంతో బొప్పాయితోట నేలకొరిగింది. ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు వర్షంతో పాటు తీవ్రమైన గాలి దాటికి గూడూరు మధుకర్‌రెడ్డి వ్యవసాయ పొలంలోని బొప్పాయి చెట్లు నేలకొరిగి కాయలు రాలిపోయాయి. చేతికి వచ్చిన పంట అకాలవర్షంతో నష్టపోయానని ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించాలని కోరారు.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు రమేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20) చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మలిపెద్ది వెంకటేశం గుప్తా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు రమేష్ గుప్తా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులకు ఎం సమస్యలు వచ్చిన అందరం కలిసి కట్టుగా పరిష్కరించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గౌతంనగర్ డివిజన్‌లో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుక

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకను ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతంనగర్ డివిజన్‌లో టీడీపీ నాయకులు ఆనందోత్సా హాల నడుమ ఘనంగా జరుపుకున్నారు.

టీడీపీ గౌతంనగర్ డివిజన్ అధ్యక్షులు పితా ని సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బత్తిని నరసింహగౌడ్, పలకల ప్రణయ్ చంద్ర, ధనుంజయ్, అనుషా, రాధిక, సాయిబాబు తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. 'హ్యాపీ బర్త్ డే చంద్రబాబు నాయు డు' గారూ అంటూ తెలుగు తమ్ముళ్ళు ఆయ నకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. చంద్రబాబునాయుడు సేవాతత్పరత,ఆలోచనలు, విజనరీ, నాయకత్వం ఆదర్శని యమని కొనియాడారు. చంద్రబాబు నాయు డు నిండునూరేళ్ళు సంతోషంగా ఉంటూ, తెలుగు ప్రజలకు మరిన్ని సేవలందించే శక్తి సామర్థ్యాలను ఆ దైవం ఆయనకు ప్రసాదిం చాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## దివ్యాంగులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన మహనీయుడు అఫ్జల్ అలీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :డిఫరెంట్లీ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం అఫ్జల్ అలీ సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ.. అఫ్జల్ అలీ 1953 లో జన్మించి 22 మార్చి 2025న పరమపదించినట్లు తెలిపారు. ఆయన దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా బైకులు, కార్లను ఆల్టరేషన్ చేసి వారిలో స్వేచ్ఛను ,ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఆయన సేవలను కీర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాలు, కేంద్ర ప్రభుత్వ నామినేషన్లు మరియు అనేక వార్త కథనాలు వెలువడ్డాయన్నారు. డిఫరెంట్లి ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముక్కు నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ హబీబ్ మియా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరబోయిన లక్ష్మయ్యలతో పాటు బొల్లం మహేందర్, సుబ్రహ్మణ్యం, క్రిష్ణకుమార్, మొహమ్మద్ అమీనుద్దీన్ తాజా ముల్ పాల్గొన్నారు. వారి జీవితం సమాజం పట్ల చూపిన త్యాగనిరతిని, సేవాగుణాన్ని వారి మనసులోని వెలుగు మార్గాలను కొనియాడుతూ వారి సేవలు దివ్యాంగులకు భవిష్యత్లో కూడా కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఉద్యమకారుల ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**ఉద్యమకారుల పోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి**




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 09) : నేడు సికింద్రాబాద్ సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో జరిగే ఉద్యమకారుల ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అనేక మంది ఉద్యమకారులు అలు పెరుగని పోరాటం చేశారన్నారు. జిల్లావ్యాప్తంగా ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమకారుల గోసను కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియ పరిచేలా విజయవంతం చేయాలని సూచించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతుందని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, జూన్ 2వ తేదీన తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేర్చే దినంగా ఉండాలని లేకుంటే అదే రోజు ఉద్యమ రణభేరి అవుతుందని హెచ్చరించారు.

# గాంధీ కుటుంబం పై చార్జి షీట్ అప్రజాస్వామికం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20)నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసిసి నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఈడీ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ అప్రజాస్వామికమని యువజన కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ఛార్జ్ షీట్ ను నిరసిస్తూ ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీశైలం. హైదరాబాద్ జాతీయ రహదారిపైయూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబాన్ని కేంద్రం రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర కు పాల్పడుతుందని, చార్జిషీట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేసులో ఎలాంటి లావాదేవీలు, ఆస్తుల బదిలీ జరుగలేదని స్పష్టమైన ఆధారాలున్నా కేంద్రం ఈడి ని ఉపయోగించి కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే కుట్ర చర్యలకు పాల్పడుతుందని వారు విమర్శించారు. మోడీ, కేడి కేసులకు కాంగ్రెస్ భయపడదని హెచ్చరించారు. కార్యక్రమాలలో వస్పుల శ్రీకాంత్, శ్రీశైలం, పర్వతాలు, ఖాదర్, ప్రసాద్, కానుగుల దశరథం, నరేష్, రమేష్, శివ, రమేష్ నాయక్, రాజేందర్ పాల్గొన్నారు.

# పేదరికంపై పిడుగుపాటు

**పిడుగుపాటుకు పాడి ఆవు మృతి**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 20): అతడు పుట్టుకతోనే మూగ వాడు.. దానికి తోడు పేదరికం అతడిని అంటిపెట్టుకుని ఉన్నా సమాజంలో జీవిత పోరాటం చేస్తూ కాలంవెల్ల దీస్తున్నాడు. అక్కడా ఇక్కడా అప్పుచేసి తెచ్చుకున్న పాడి ఆవుల పాల ద్వారా వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తుండగా దురదృష్టం పిడుగు రూపంలో అతడి దారిద్ర్యాన్ని వెంటాడింది. తనకు ఉన్న కొద్ది పాటి వ్యవసాయ పొలంలో ఉన్న పాడి ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో ఆ బాధిత కుటుంబ రోదనలు అందరినీ కన్నీళ్లు పెట్టించాయి. గ్రామస్థుల సమాచారం మేరకు ఇందుకు సంబందించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. కేశంపేట మండలం నిర్దవె ల్లి గ్రామానికి చెందిన బద్ద సత్యనారాయణ పుట్టుకతోనే మూగవాడు. పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న సత్యనారాయణ తన కుటుంబ పోషణ కోసం తెలిసిన వారి వద్ద అప్పులు తెచ్చి పాడి ఆవులను కొనుగోలు చేశాడు. తనకున్న కాసింత వ్యవసాయ పొలంలో పాడి ఆవులను పెంచుకుంటూ వాటి ద్వారా వచ్చే ఆదాయంలో కుటుంబాన్ని నడుపుతున్నాడు. ఇదిలా ఉండగా ఆదివారం కురిసిన అకాలవర్షానికి సత్యనారాయణ వ్యవసాయ పొలంలో ఉన్న పాడి ఆవు పిడుగుపాటుకు గురై అక్కడే మృత్యువాత పడింది. సుమారు రు.80 వేల విలువగ ల పాడి ఆవు మృతి చెందడంతో దానిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇంతకాలం కుటుంబానికి అండగా నిలిచిన పాడి ఆవు మృతి సత్యనారాయణ కుటుంబ సభ్యులను శోక సంద్రంలోనికి నెట్టింది. చనిపోయిన పాడి ఆవు వద్ద సత్యనారాయణ కుటుంబ రోదనలు చూసిన వారి మనస్సులు కలిచివేశాయి. ప్రభుత్వం, దాతలు స్పందించి సత్యనారాయణ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్థులు, బాధితులు కోరుతున్నారు.

# ఇక్కాపాయి కాలేజీలో వ్యక్తి దుర్మరణం

**ఆరు అంతస్తుల భవనం నుండి పడి వెల్డింగు కార్మికుడి మృతి**



శంకరపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 20) ఓ వ్యక్తి భవనం నుండి కిందపడి మృతి చెందిన సంఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మోకిల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన బికాష్ కుమార్ (24), ఫిరోజ్ గూడలో వెల్డింగ్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం రోజు, రోజు మాదిరిగానే పని నిమిత్తం శంకర్పల్లి మండలంలోని ఇక్ఫాయి కాలేజీలో బాయ్స్ హాస్టల్ బ్లాక్ లో 6వ అంతస్తులో వెల్డింగ్ పని చేస్తుండగా, సాయంత్రం 5-30 గంటల సమయంలో ఒకేసారి గాలి ఎక్కువ వీయడంతో అక్కడ ఉన్న రేకుతో సహ ఆరవ అంతస్తు నుండి క్రింద పడ్డాడు. బీకాష్ కుమార్ కు తీవ్ర గాయాలు కావడంతో, వెంటనే హుటాహుటిన శంకర్పల్లిలోని లలిత ఆసుపత్రికి తరలించగా, బీకాష్ కుమార్ ను చూసిన ఆసుపత్రి వైద్యులు అప్పటికే అతను మృతి చెందాడని తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరబాబు, ఎస్ఐ పద్మ తెలిపారు.